

కేసుల పరిష్కారంపై దృష్టి సారించాలి : ఎస్పీ

ప్రజాశక్తి-రొళ్ల

పెండింగ్ కేసులపై నిర్లక్ష్యం చేయకుండా వాటి పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్పీ మాధవరెడ్డి పోలీసు సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల కేసులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి, వాటి పురోగతిపై సిఐ సురేష్‌బాబు, ఎస్ఐ వెంకటరమణతో మాట్లాడారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో వచ్చే కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఆంధ్ర, కర్నాటక సరిహద్దుల్లో మరింత నిఘా పెంచాలన్నారు. మట్కా. మద్యం, అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



రొళ్ల స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ మాధవరెడ్డి

వ్యవసాయ యాంత్రీకరణతో ఉపయోగం

◆రైతులకు తగ్గనున్న పెట్టుబడి ఖర్చులు ◆ఎంపీ గోరంట్ల మాధవ్, కలెక్టర్ పి.అరుణ్‌బాబు



వ్యవసాయ యంత్రీకరణ సబ్సిడీ చెక్కును రైతులకు అందిస్తున్న ఎంపీ, కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా రైతులకు పెట్టుబడులు, శ్రమ తగ్గుతుందని, అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ యాంత్రీకరణ ద్వారా పలు యంత్రాలను అందిస్తోందని ఎంపీ గోరంట్ల మాధవ్, కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. శుక్రవారం ఉదయం పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వైఎస్సార్ యంత్రసేవా పథకం మెగామేళా-2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, ఎంపీతో పాటు ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి పాల్గొన్నారు. , ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో రైతు పక్షపాత ప్రభుత్వం నడుస్తోందన్నారు. రైతులకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలను జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని చెప్పారు. సబ్సిడీపై రైతులకు యంత్రాలను పంపిణీ చేసి రైతులకు బాసటగా నిలుస్తున్నారని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతంలో వ్యవసాయంలో అనేక అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. రైతుకు పెట్టుబడులు, శ్రమను తగ్గించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ యంత్రసేవా పథకాన్ని అందుబాటులోకి తెచ్చిందని చెప్పారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 234 సిహెచ్‌సి గ్రూపులకు రూ.15.138 కోట్ల ఖర్చు చేసి రూ.5.485 కోట్ల రాయితీపై 137 ట్రాక్టర్లు, 448 వ్యవసాయ పరికరాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఆర్‌బికెల పరిధిలో 10, 15 మంది రైతులతో గ్రూపులు ఏర్పాటు చేసి యంత్ర సేవా కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం వైఎస్సార్ యంత్ర సేవా పథకంలో భాగంగా జిల్లాలోని 234 సిహెచ్‌సి గ్రూపు సభ్యులకు 448 వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన రాయితీ రూ 5.485 కోట్ల మెగా చెక్కునూ లబ్ధిదారులకు ముఖ్య అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి సుబ్బారావు, సంబంధిత శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

విద్యాలయం.. వ్యాపార నిలయం..!

◆ సూపర్ మార్కెట్‌లను తలపిస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలు

◆ పాఠశాల ప్రాంగణాల్లోనే స్టోర్లు

◆ పుస్తకాల నుంచి యూనిఫాం వరకూ దోపిడీ

◆ చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు

విద్యాలయాలు వ్యాపార నిలయాలుగా మారాయి. పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన చోట వ్యాపార దోపిడీ కొనసాగుతోంది. విద్యా సంవత్సరం ప్రారంభానికి మరో వారం రోజుల మాత్రమే గడువు ఉండడంతో ప్రయివేటు కార్పొరేట్ విద్యాసంస్థలు వారి వ్యాపారానికి తెరలేపాయి. కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజుల రూపంలోనే కాకుండా పుస్తకాలు, యూనిఫారం అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారు. విచ్చలవిడిగా విద్యా సామగ్రిని విక్రయిస్తున్న పాఠశాలలను సూపర్‌మార్కెట్లలా మార్చేశారు. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్నా నియంత్రించాల్సిన విద్యాశాఖ అధికారులు చేష్టలుడిగి చూస్తున్నారు.



ప్రజాశక్తి-హిందూపురం

జూన్ ప్రారంభం కాగానే విద్యా సంవత్సరం కూడా ప్రారంభం అయ్యింది. ఇప్పటికే అక్రమ అడ్మిషన్లు, అధిక ఫీజులతో తల్లిదండ్రులను ప్రయివేటు కార్పొరేట్ విద్యా సంస్థలు దోపిడీ చేశాయి. వీటికి తోడు విద్యాసామగ్రిని పాఠశాలల్లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఫీజులు చెల్లించడమే భారంగా మారిన తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలు ఇదొక వ్యాపారంగా చేస్తున్నారు. ఆయా పాఠశాలల పాఠ్య పుస్తకాలు మరో చోట కొనుగోలు చేసే అవకాశం లేదని తమవద్దే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులకు హుకుం జారీ చేస్తున్నారు. రూ.10 నోటు పుస్తకాన్ని రూ.30కు విక్రయిస్తున్నారు. ఇలా ప్రతి ఒక్కదాని ధరా మూడు నుంచి ఐదింతలు పెంచి అమ్మేస్తున్నారు. యూనిఫాం సైతం బయట దొరకదని తామే స్కూల్‌లో అందిస్తామని చెబుతూ దీని నుంచి కూడా వేలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. బయట మార్కెట్‌లో పోలిస్తే కార్పొరేట్ విద్యా సంస్థలలో ప్రతి వస్తువునీ 50 శాతానికి పైగా పెంచి విక్రయిస్తున్నారు. తమ పిల్లలను అదే పాఠశాలలో చదివించుకోవాల్సిన నేపథ్యంలో తల్లిదండ్రులు చేసేది లేక వారి చెప్పిన ధరలకు విద్యా సామగ్రిని కొనక తప్పడం లేదు.



హిందూపురంలోని ఓ కార్పొరేట్ పాఠశాలలో విక్రయానికి సిద్ధంగా ఉంచిన పుస్తకాలు

ఫీజుల మోత

ప్రతి విద్యా సంవత్సరం కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రతి తరగతికీ ఫీజులను పెంచుతున్నారు. ఎల్‌కెజి విద్యకు రూ.20వేలు అయితే రెండవ సంవత్సరం ఎల్‌కెజి వచ్చే సరికి ఈ ఫీజు 20 నుంచి 30 శాతం పెంచేస్తున్నారు. ఏమని అడిగితే మార్కెట్‌లో అన్ని ధరలూ పెరిగిపోతున్నాయని కావున తామూ పెంచుతున్నామంటున్నారు. 10వ తరగతి చదివించడానికి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టేందుకు తల్లిదండ్రులు పడరాని పాట్లు పడాల్సి వస్తోంది.

అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం

కార్పొరేట్‌కు దీటుగా ఉండాల్సిన విద్యా సంస్థలు అధికారుల నిర్లక్ష్యంతో నిర్వీర్యం అవుతున్నాయనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రోజు రోజుకూ తగ్గుతూ వుంది. అధికారులు ప్రభుత్వ పాఠశాలలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అవసరమైన వసతులన్నింటిని కల్పించాల్సి ఉంది. ఇది చేయకపోవడం వల్ల సరైన సదుపాయాల కల్పన నామమాత్రంగా ఉంటోంది. దీంతో తల్లిదండ్రులు కార్పొరేట్ విద్యాలయాలను ఆశ్రయించి లక్షలాది రూపాయలను వారి జేబుల్లోకి వేస్తున్నారు.


సదుపాయాలు లేకుండానే అనుమతులు మంజూరు

ఒక విద్యా సంస్థను స్థాపించాలంటే ప్రభుత్వం ఎన్నో నియమ నిబంధనలను ఉన్నాయి. అయితే కార్పొరేట్ విద్యాలయాలు స్థాపించడానికి ఈ ఏ ఒక్క నిబంధనలు పాటించకుండా ఎక్కడబడితే అక్కడ కార్పొరేట్ విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నారు. హిందూపురం పట్టణంలో నారాయణ, చైతన్య, చైతన్య ఈ టెక్నో మూడు కార్పొరేట్ విద్యా సంస్థలు ఉన్నాయి. ఇందులో ఏ ఒక్క విద్యా సంస్థ కూడా నిబంధనలు పాటిస్తున్న దాఖలాలు లేవు. కనీసం విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి కాసింత మైదానం లేదు. ప్రతి సంవత్సరం పాఠశాల వార్షికోత్సవం నిర్వహించుకోవడానికి స్థలం లేక బయట ఫంక్షన్ హాలులో నిర్వహించుకుంటున్నారు. జీవోఎంఎస్ నెంబర్ ఒకటి ప్రకారం పాఠశాల తల్లిదండ్రుల కమిటీని ఏర్పాటు చేసి ఫీజులు నిర్ణయించాల్సి ఉన్నప్పటికీ యాజమాన్యాలు దీనిని అమలు చేయడం లేదు. ఈ దోపిడీ బాగోతాన్ని విద్యా శాఖ అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారు.

'కార్పొరేట్' పై చర్యలు తీసుకోండి

విద్యను వ్యాపారం చేసి కార్పొరేట్ విద్యా సంస్థలపై ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలి. ఏ ఒక్క ప్రయివేటు విద్యా సంస్థ కూడా నిబంధనలు పాటించడం లేదు. యథేచ్ఛగా పాఠశాలల్లో విద్యా సామగ్రిని విక్రయిస్తున్నారు. అయినా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. అధిక ఫీజులు, పుస్తకాల నుంచి యూనిఫాం వరకు లక్షలాది రూపాయలు తల్లిదండ్రుల నుంచి దోపిడీ చేస్తున్న ప్రయివేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి. లేకుంటే ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలు చేస్తాం.

బాబావలి, ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి.



వర్షం నీటితో నిండిన పుట్టపర్తి ప్రధాన రహదారి

పుట్టపర్తిలో వడగండ్ల వర్షం

రాత్రంతా నిలిచిన విద్యుత్ సరఫరా



వర్షంలో పడిన వడగండ్లు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

పుట్టపర్తి మండల వ్యాప్తంగా ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన గురువారం రాత్రి కురిసింది. రాత్రి 7:30 గంటల నుంచి 8:30 గంటల వరకు ఈ వర్షం కురిసింది. వర్షం రావడంతో రాత్రంతా విద్యుత్ సరఫరాను నిలిపేశారు. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. ఈదురు గాలులకు పలుచోట్ల వక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ తీగలపై వృక్షాలు పడడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. శుక్రవారం ఉదయం 7 గంటలకు అధికారులు విద్యుత్‌ను పునరుద్ధరించారు. జిల్లా వ్యాప్తంగా 60.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, పుట్టపర్తి మండలంలో 22.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఈదురు గాలులకు పలుచోట్ల మామిడి, బొప్పాయి పంటలు దెబ్బతిన్నాయి. పలు గ్రామాల్లో వక్షాలు పడిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆయా పంచాయతీ సర్పంచులు, ప్రజలు పడిపోయిన వక్షాలను తొలగించడానికి కషి చేశారు. కప్పలబండలో గురువారం రాత్రి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి దగ్గరుండి పడిపోయిన వక్షాలను తొలగింపచేశారు.

పది రోజుల్లో ఈఏపీసెట్ ఫలితాలు

ఇంటర్మీడియట్ మార్కులు ఆన్‌లైన్లో అప్ చేయాలి

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈఏపీసెట్-2023 పరీక్ష ఫలితాలను పది రోజుల్లో విడుదల చేయనున్నట్లు పరీక్షల నిర్వహణ ఛైర్మెన్, జెఎన్‌టియు ఉపకులపతి జి.రంగ జనార్ధన, కన్వీనర్ సి.శోభాబిందు తెలిపారు. శుక్రవారం సాయంత్రం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈఏపీసెట్-2023 పరీక్షకు ఇంజినీరింగ్ స్ట్రీమ్‌లో 2,24,724 మంది విద్యార్థులు, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాలలో 90,573 మంది హాజరయ్యారని తెలిపారు . మొత్తం 3,15,297 మంది విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు. ఈ సంవత్సరం ఈఏపీసెట్ 2023 పరీక్షల్లో అభ్యర్థుల ర్యాంకులు నిర్ణయించడానికి ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన కోర్సుల్లో గ్రూపు సబ్జెక్టుల్లో అభ్యర్థి పొందిన మార్కులకు 25శాతం వెయిటేజీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందువల్ల ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలు, తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు, ఇతర రాష్ట్రాల ఇంటర్మీడియట్ బోర్డు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఇంటర్మీడియట్ ఒకేషనల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఆర్‌జియుకెటి, రాష్ట్ర,జాతీయ స్థాయి ఓఎస్ఎస్ (ఓపెన్ స్కూల్ సిస్టం), సిబిఎస్ఇ పరీక్షల మార్కులను పరిగణనలోకి తీసుకోనున్నట్లు చెప్పారు. వీటి మార్కుల ఆధారంగా ఫలితాలు నిర్ణయించాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు సమర్పించిన వారి మార్కులను వెరిఫికేషన్ చేసే ప్రక్రియ కొనసాగుతూ ఉందన్నారు. ఇంకా చాలా మంది విద్యార్థులు వారి మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉందన్నారు. వారందరూ వెంటనే ఇంటర్మీయడిట్ మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

ప్రశాంతంగా పది సప్లిమెంటరీ పరీక్షలు

ప్రజాశక్తి-కొత్తచెరువు

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం నాడు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. పరీక్షల నిమిత్తం జిల్లా వ్యాప్తంగా 58 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో మొదటి రోజు తెలుగు పరీక్షకు 3382 గాను 2263 మంది విద్యార్థులు హాజరయ్యారు. 719 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష కేంద్రాల వద్ద అన్ని వసతులను ఏర్పాటు చేశామని డిఇఇ ఎడి నాగరాజు తెలిపారు.

5న మడకశిరలో జిల్లా స్థాయి 'స్పందన'

ప్రజాశక్తి-మడకశిర

ప్రతి సోమవారం జిల్లా స్థాయిలో పుట్టపర్తిలో జరిగే స్పందన కార్యక్రమాన్ని ఈ సారి ఈ నెల 5వ తేదీన మడకశిరలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ అరుణ్‌బాబుతో పాటు జిల్లా స్థాయి అధికారులు అందరూ పాల్గొంటారని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రజలు ఈ స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-మడకశిర

పట్టణంలోని సాయి అక్షర జూనియర్ కళాశాలలో శనివారం నాడు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ గోవిందప్ప తెలిపారు. జ్ఞానవక్ష ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇంటికెళ్లి పింఛన్ అందజేత

ప్రజాశక్తి-మడకశిర

ఆరోగ్యం సరిగా లేకపోవడంతో చికిత్స పొంది ఇతర ప్రాంతాల్లో విశ్రాంతి తీసుకుంటున్న ఓ మహిళకు వాలంటీర్ వారి ఇంటికెళ్లి పింఛన్‌ను అందజేసింది. రొళ్ల మండలం సోమగట్ట గ్రామానికి చెందిన మద్దెమ్మ గుండె శస్త్రచికిత్స చేయించుకుని మడకశిరలోని తన కుమారుడు ఆనంద్ ఇంట్లో ఉంటోంది. ఈ మహిళకు వాలంటీర్ జయలక్ష్మి మడకశిరకు వెళ్లి పింఛన్ అందజేసింది. వాలంటీర్ సేవలను పలువురు అభినందించారు.



మడకశిరలో పింఛన్ అందజేస్తున్న వాలంటీర్ జయలక్ష్మి

భవిష్యత్తుకు ఉపయోగపడేలా ఇంకుడుగుంతలు

సెంట్రల్ నోడల్ ఆఫీసర్ తనూజ రాగూర్

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్, పుట్టపర్తి రూరల్

ఇంకుడు గుంతలు భవిష్యత్తులో రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని జాయింట్ కార్యదర్శి, సెంట్రల్ నోడల్ ఆఫీసర్ తనూజ రాగూర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె ధర్మవరం, పుట్టపర్తి మండలాల్లో అమృత్ సరోవర్ కింద చేపట్టిన పనులను పరిశీలించారు. ధర్మవరం మండల పరిధిలోని బుడ్డారెడ్డిపల్లిలో వాటర్ షెడ్ పథకం కింద నిర్మాణం చేసిన అమత్ సరోవర్ పనులు, పుట్టపర్తి మండల పరిధిలోని కంబాలపర్తి చెరువులో జరిగిన పనులను పరిశీలించారు. రైతులు, లబ్ధిదారులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంకుడు గుంతల ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతోందని రైతులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఇంకుడు గుంతల ద్వారా పంటలకు నీటిని సులవుగా అందించుకోగలుగుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా తనుజ రాగూర్ మాట్లాడుతూ ఇంకుడు గుంతలను మరింతగా విస్తరింపజేసి అధికంగా నీటిని నిల్వ చేసుకుంటే వరి పంటను కూడా పండించుకునే అవకాశం ఉందన్నారు. ఇంకుడు గుంతలను రైతులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



ధర్మవరం మండలం బుడ్డారెడ్డిపల్లిలో అమత్ సరోవర్ పనులను పరిశీలిస్తున్న సెంట్రల్ నోడల్ ఆఫీసర్ తనూజ రాగూర్

ఈ కార్యక్రమంలో కలెక్టర్ అరుణ్‌బాబు, రాష్ట్ర జాయింట్ కమిషనర్ మల్లెల శివప్రసాద్, ఈజీఎస్ డైరెక్టర్ చిన్నతాతయ్య, ఆర్డీవో తిప్పేనాయక్, జాయింట్ కమిషనర్ రూరల్ విభాగం శివప్రసాద్, డ్వామా పీడీ రామాంజనేయులు, అనంతపురం పీడీ వేణుగోపాల్ రెడ్డి, అసిస్టెంట్ పీడీ సుధాకర్ రెడ్డి, మండల కార్యదర్శి చంద్రిక, జేఈ నాగేంద్ర, ధర్మవరం ఎంపీడీవో మమతాదేవి, పుట్టపర్తి ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారీగా ఉండి సత్వరం పరిష్కరించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశించారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పట్టణంలోని 15వ వార్డు నేసేపేటలో పర్యటించి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అలాగే ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హామీలను 98 శాతం అమలు చేసి చిత్తశుద్ధి చాటుకున్న ఏకైక సీఎం జగన్ అన్నారు. అనంతరం వార్డులోని సచివాలయాన్ని తనిఖీ చేసి సంక్షేమ పథకాల తీరుపై ఆరా తీశారు. అర్హులందరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించాలని, అవినీతి ఆరోపణలు వస్తే ఉపేక్షించేది లేదని సచివాలయ సిబ్బంది హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎర్రగుంట భాగ్యలక్ష్మి, వైస్‌ఛైర్మన్ నాగరాజు, ట్రాన్స్‌కో ఏఈ నాగభూషణం, వార్డు కౌన్సిలర్ కుండా చౌడయ్య, వార్డు ఇన్‌ఛార్జి కుండా మీనాక్షయ్య, పట్టణ, సచివాలయాల కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ఏడు సార్లు దరఖాస్తు.. అయినా అందని రేషన్‌కార్డు..!



రేషన్‌కార్డు రాలేదని చెబుతున్న ప్రసాద్

రొళ్ల : ఓ వ్యక్తి రేషన్ కార్డు కోసం ఇప్పటికి ఏడు సార్లు దరకాస్తు పెట్టుకున్నాడు. అయినా ఇంత వరకు ఆయనకు కార్డు మంజూరు కాలేదు. రేషన్‌కార్డు కోసం ఈయన తిరగని కార్యాలయం అంటూ లేదు. అయినా ఇతని ఆవేదనను పట్టించుకునే వారే కరువయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... మండల కేంద్రంలోని మారుతి కాలనీకి చెందిన ప్రసాద్ బియ్యం కార్డు కోసం సుమారు ఏడుసార్లు వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకున్నాడు. ప్రసాద్ తండ్రి వెంకట చలపతి ప్రభుత్వ ఉద్యోగి కావడంతో వీరికి రేషన్‌కార్డు ఇవ్వలేదు. నాలుగేళ్ల క్రితం చలపతి మరణించాడు. ఆయన కుమారుడు ప్రసాద్ ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగి కాదు. అయినా ఆయన తండ్రి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాకుగా చూపి రేషన్‌కార్డు ఇవ్వడం లేదు. రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకుని నిత్యం కార్యాలయం చుట్టూ కాళ్ల అరిగేలా తిరుగుతున్నా ఈయన గురించి పట్టించుకునే వారు కరువయ్యారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఈయనకు బియ్యం కార్డు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలన్నింటికీ దూరం అవుతున్నాడు. దీనిపై అధికారులు స్పందించి తన తండ్రి ప్రభుత్వ ఉద్యోగి వివరాలను తన కుటుంబం నుంచి వేరు చేసి, బియ్యంకార్డు మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నాడు.

పోలీసు స్టేషన్‌లో
ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పరిగి

వ్యక్తిపై హత్యాయత్నం కేసులో పోలీసుల విచారణకు స్టేసన్‌కు వెళ్లి అక్కడ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి శుక్రవారం నాడు మృతి చెందాడు. ఇందుకు సంబంధించి పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... పరిగి మండలం ఊటకూరు గ్రామానికి చెందిన నరసింహ్మామూర్తి(39), మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్ ఇద్దరి మధ్య వ్యక్తిగత కక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గత నెల 30వ తేదీన పరిగి బస్టాండు వద్ద వీరి మధ్య ఘర్షణ జరిగింది. ఘర్షణ నేపథ్యంలో నరసింహ్మామూర్తి మల్లేష్‌పై కత్తితో డాడి చేశాడు. దీనికి సంబంధించి మల్లేష్ కుటుంబ సభ్యులు నరసింహ్మామూర్తిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు నరసింహ్మామూర్తిని గత నెల 31వ తేదీన పోలీసు స్టేషన్‌కు పిలిపించారు. పోలీసులు పిలవడంతో భయపడిన నరసింహ్మామూర్తి స్టేషన్ బయట పురుగుల మందు తాగాడు. వెంటనే ఆయన్ను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం ఆయన మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ డిఎంహెచ్‌ఓ మంజువాణి

వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

డిప్యూటీ డిఎంహెచ్‌ఓ మంజువాణి

మడకశిర రూరల్: మండల పరిధిలోని కల్లుమర్రి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం పెనుగొండ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్‌ఓ మంజువాణి సందర్శించి సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. అలాగే ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ మలేరియా, డెంగీ వ్యాధులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ఖాద్రీ ఆలయ సహాయ కమిషనర్‌గా శ్రీనివాస్‌రెడ్డి



కదిరి అర్బన్ : పట్టణంలో వెలసిన ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సహాయ కమిషనర్‌గా శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నెల్లూరు జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న పట్టెం గురుప్రసాద్ బదిలీపై విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ సహాయ కమిషనర్‌గా వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వామి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

హిందూపురం : జగనన్న ప్రభుత్వం ప్రజలకు ప్రవేశ పెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే బాధ్యత వార్డు వాలంటీర్‌లపై ఉందని వార్డు కౌన్సిలర్ మల్లికార్జున అన్నారు. శుక్రవారం తన వార్డులో ప్రతిభ కనబర్చిన వార్డు వాలంటీర్లకు కౌన్సిలర్, వైసిపి నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు వైసిపి నాయకులు చంద్రశేఖర్, రఘురాం, శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

హిందూపురం: హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా బలిజ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందిస్తున్నట్లు బలిజ సంఘం కార్యదర్శి ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2022-23 విద్యా సంవత్సరంలో బలిజ కులానికి చెందిన 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పిజి తదితర పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తామన్నారు. పదిలో 450, ఇంటర్‌లో సైన్సులో 750, ఆర్ట్స్‌లో 600 మార్కులు పైన, డిగ్రీ, ఇంజనీరింగ్, పిజిలో 60 శాతం పైన మార్కులు సాధించిన వారికి పురస్కారాలు అందిస్తామన్నారు. వివరాలకు 89199 12951, 97016 36797, 95023 24947 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

బాధిత కుటుంబానికి కందికుంట పరామర్శ

కదిరి అర్బన్ : మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అభిమాని వెంకటేష్ చౌదరి తండ్రి నాగేశ్వరరావు శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కందికుంట వారి గ్రామానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

4న మాదిగ ఉద్యోగుల జిల్లా మహాసభ

ధర్మవరం టౌన్ : పుట్టపర్తిలో ఈ నెల 4న మాదిగ ఉద్యోగుల మహాసభ నిర్వహిస్తున్నామని, మాదిగ ఉద్యోగులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంఇఎఫ్ జాతీయ అదనపు కార్యదర్శి బందారు శంకర్ పిలుపునిచ్చారు. పట్టణంలోని జ్యోతిరావ్ నగర్‌లో ఉన్న రామస్వామి గుడిలో శుక్రవారం ఎంఇఎఫ్ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఉలవల నాగరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర్, మీసాల నాగభూషణ, ధర్మవరం నాయకులు కొండప్ప, లక్ష్మీనారాయణ, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ మహిళా సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు

పుట్టపర్తి అర్బన్ : సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీలో పని చేస్తున్న మహిళా సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జోనల్ ఛైర్‌పర్సన్ మల్లవరం మంజుల పేర్కొన్నారు. స్థానిక జిల్లా ప్రజా రవాణా కార్యాలయంలో శుక్రవారం మహిళా సిబ్బంది వేధింపుల ప్రత్యేక కమిటీ జిల్లా అధికారి మధుసూదన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ మహిళా సిబ్బంది ఏ విధమైన వేధింపులు, ఇతర సమస్యనైనా నిర్భయంగా ఈ కమిటీ దృష్టికి తెస్తే తగిన చర్యలు తీసుకొని పరిష్కరిస్తామన్నారు. రీజనల్ కమిటీలో జోనల్ పర్సన్ మంజుల, అడ్వకేట్ జయకర, శోభారాణి, ఆర్టీసీ ఉద్యోగి అసిస్టెంట్ మేనేజర్ హంపన్న, సీనియర్ కండక్టర్ కళ్యాణి సభ్యులుగా నియమితులయ్యారు.


మాట్లాడుతున్న ఆర్టీసీ జోనల్ ఛైర్‌పర్సన్ మంజుల

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే బికె


తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పార్థసారధి

ప్రజాశక్తి-గోరంట్ల

మండల పరిధిలోని బూదిలి గ్రామంలో వెలసిన కోటిలింగేశ్వరస్వామి ఆలయ మాన్యం భూములను అధికార పార్టీ నాయకులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం టిడిపి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ కోటిలింగేశ్వరస్వామి ఆలయ దూప దీప నైవేద్యం కోసం బూదిలి రెవెన్యూ గ్రామంలో సర్వే నంబర్-532లోని 4.89 ఎకరాలను 1950లో ధరణి బసప్ప విరాళంగా ఇచ్చిందని తెలిపారు. ఈ భూమి అప్పటి నుంచి కోటి లింగేశ్వర స్వామి ఆలయం ట్రస్ట్ పేరుతో ఆలయ నిర్వాహకుల ఆధీనంలో ఉందని, అందులో 70 సెంట్ల భూమిని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ఇచ్చారన్నారు. దాదాపు 73 ఏళ్ల తర్వాత ఈ భూమిలో మాకు హక్కు ఉందని కొందరు వైసిపి నాయకులు కబ్జా చేసేందుకు పంటను తొలగించి కంచె వేయడానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. నాలుగేళ్లుగా అక్రమ సంపాదనకు పాల్పడుతున్న స్థానిక ఎమ్మెల్యే అతడి అనుచరులు ఆలయ భూములపై కన్నేయడం దారుణమని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం తహశీల్దార్ రంగనాయకులకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై తహశీల్దార్ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపి ఆలయ భూములకు రక్షణ కల్పిస్తామని తెలిపారు. ధర్నాలో టిడిపి మండల కన్వీనర్ సోమశేఖ ర్, హిందూపురం పార్లమెంటు కార్యదర్శి నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, ఉపాధ్యక్షులు వేణు, నాయకులు నీలకంఠారెడ్డి, ఫిరోజ్‌బాషా, నటరాజ్, దాసయ్య, గంగాధరప్ప, బాలాజీ, అజమతుల్లా, ప్రభాకర్, మరెడ్డిపల్లి నరసింహులు, నరేంద్ర రాయల్, జయరాం పాల్గొన్నారు

అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రషీద్‌ఖాన్

చిలమత్తూరు : మండలంలో ప్రభుత్వం చేపట్టిన ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాంలకు సంబంధించి మండలంలోని కార్యదర్శులు, సచివాలయ సాంకేతిక నిపుణులతో మండల ప్రత్యేకాధికారి పి.రషీద్‌ఖాన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో వివరణ అడిగారు. అలాగే మండలంలో జగనన్న లే అవుట్లకి సంబంధించి పనులు వేగవంతం చేయాలని, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సమీక్షలో తహశీల్దార్ నాగరాజు, ఇన్‌ఛార్జి ఎండీఓ రామ్ కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి వేణు, వివిధ సచివాలయాల సాంకేతిక, సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

'జగనన్న కాలనీ'లను త్వరగా పూర్తి చేయించండి


గృహ నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడుతున్న స్పెషలాఫీసర్

లేపాక్షి: మండల పరిధిలోని 17 జగనన్న కాలనీల్లో హౌసింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్, మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ నరసింహానాయుడు ఆధ్వర్యంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సుదర్శన్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణం పూర్తి చేసిన వారికి సకాలంలో బిల్లులు చెల్లించాలన్నారు. విధుల్లో అలసత్వం వహించకుండా గృహ నిర్మాణాలను పూర్తి చేయించాలన్నారు. అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి జగనన్న కాలనీలను పరిశీలించారు. ఆయన వెంట మండల గహ నిర్మాణ శాఖ అధికారిణి వాసంతి, ఈఓఆర్‌డి శివన్న, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి



ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

తనకల్లు: పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని సిపిఎం రైతు సంఘం డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సిపిఎం రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ మధు నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు వివి రమణ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పేదలు, కార్మికులు సొంతిళ్లు లేక అద్దె ఇళ్లకు బాడుగలు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇంటి పట్టాలు మంజూరు చేయాలని పలు దఫాలుగా తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించినా ఫలితం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులకు ఇంటి పట్టాలను మంజూరు చేయాలని కోరారు. దీంతో స్పందించిన తహశీల్దార్ సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే అర్హులను గుర్తించి వెంటనే పట్టా మంజూరు చేస్తానని హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు. ధర్నాలో ఎం.శివన్న, శ్రీనివాసులు, నరసింహారెడ్డి, ఆంజనేయులు, వెంకటరమణ, వెంకటేష్, సాహిద్, తదితరులు పాల్గొన్నారు.

బదిలీ కమిషనర్‌కు వీడ్కోలు


మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను సత్కరిస్తున్న దృశ్యం

ధర్మవరం టౌన్ : విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తూ అందరి మన్ననలు పొంది మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంతో కషి చేసిన కమిషనర్ మల్లికార్జన సేవలు మరువలేనివని, ఆయన బదిలీపై వెళ్లడం బాధ కల్గిస్తోందని ఛైర్‌పర్సన్ ఎర్రగుంట భాగ్యలక్ష్మి, వైస్ ఛైర్మన్ పెయిజూరు నాగరాజు, ఎన్జీవో సంఘం నాయకుడు భాస్కర్‌రెడ్డి కొనియాడారు. మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జునను దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఈఈ సత్య నారాయణ, ఆర్వో ఆనంద్, పట్టణ సచివాలయాల కన్వీనర్లు మానపల్లి సాయికుమార్, చందమూరి నారాయణరెడ్డి, కౌన్సిలర్లు, సచివాలయాల సిబ్బంది, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

జూనియర్ న్యాయవాదుల కోసం కంప్యూటర్ ఏర్పాటు

పెనుకొండ: జూనియర్ న్యాయవాదుల కోసం శుక్రవారం సీనియర్ సివిల్ జడ్జి ఎం.శంకర రావు ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.నాగరాజు నేతత్వంలో కోర్టు ప్రాంగణంలో కంప్యూటర్‌ను ఏర్పాటు చేశారు. దీనిని జడ్జి ఎం.శంకరరావు న్యాయవాదుల సమక్షంలో ప్రారంభించారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా చేపట్టిన అభివృద్ధి పనులను జడ్జి పరిశీలించి అభినందించారు. ఇంకా చేపట్టాల్సిన పనులపై చర్చించారు. కార్యక్రమంలో న్యాయవాదులు నాగిరెడ్డి, శ్రీనివాసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నాడు-నేడు పనులను వేగవంతం చేయండి

పరిగి : పాఠశాలలో ప్రారంభమయ్యే లోపు నాడు నేడు పనులను పూర్తి చేయాలని ఎంపీడీవో సరస్వతి పాఠశాల ఛైర్మన్లు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. మండలంలోని శ్రీరంగరాజుపల్లి సచివాలయాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయానికి వచ్చే ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా సచివాలయ ఉద్యోగులు పనిచేయాలని, ప్రతి రికార్డును సెక్రెటరీ తప్పకుండా వినియో గంలోకి తేవాలని సూచించారు. అనంత రం జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో నాడు నేడు ద్వారా నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు. వేసవి సెలవులు పూర్తయ్యే లోపు పనులను పూర్తి చేయా లన్నారు. ఆమె వెంట సచివాలయ సెక్రటరీ నజ్మాబాను, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వివేక్ ఉన్నారు.


నాడు నేడు పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో సరస్వతి

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి


ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

ప్రజాశక్తి-కదిరి అర్బన్

వైసిపి హయాంలో సీఎం జగన్ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోనా పట్నం గ్రామ సచివాలయం పరిధిలోని మాచిరెడ్డిపల్లి, పట్నం గ్రామాల్లో శుక్రవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యేకి ప్రజలు పూలమాలలతో, మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆయా గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకొని అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు. పరిష్కారం కాని వాటిని పై అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించేలా ఆదేశించారు. వివక్షకు తావు లేకుండా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకు చేర్చారాన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, జెసిఎస్ ఇన్‌ఛార్జిలు, సర్పంచిలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో ఏపీ : ఎమ్మెల్యే సిద్ధారెడ్డి


రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి అర్బన్ : వైసిపి హయాంలో సీఎం జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుంద ని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పట్నం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న జాతీయ రహదారి నుంచి పట్నం గ్రామానికి రూ. 60 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 155 గ్రామాలకు అప్రోచ్ రోడ్లు వేశామన్నారు. నాలుగేళ్లలో కేవలం రోడ్డు నిర్మాణాలకు రూ. 100 కోట్లకు పైగా ఖర్చు చేశామన్నారు. కులం, మతం, వర్గం, పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ విద్యాసంస్థల ఛైర్మన్ విశ్వనాథ్ రెడ్డి, ఎంపీపీలు, అధికారులు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, జెసిఎస్ ఇన్‌ఛార్జిలు, సర్పంచిలు, వివిధ శాఖల ఛైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ శివరంగ ప్రసాద్

కొత్తచెరువు : మండల వ్యాప్తంగా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల్లో తీవ్ర జాప్యం జరుగుతుందని, వాటి నిర్మాణ పనులను వేగవంతంగా నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ శివరంగ ప్రసాద్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాల్లో మండలం వెనుకబడి ఉందని, పనులు వేగవంతం అయ్యేలా లబ్ధిదారులకు అవగాహన కల్పిం చాలని సూచించారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు వెంటనే జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని సూచించారు. మండలానికి 2,155 ఇళ్లు మంజూరయ్యాయని అందులో మొదలు పెట్టనివి 180 ఉన్నాయని వాటిని వెంటనే ప్రారంభించాలని సూచించా రు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 426 ఇల్లు మాత్రమే పూర్తి దశకు చేరుకున్నాయన్నారు. బిపిఎల్ 580 ఇళ్లు, బిఎల్ 667 ఇళ్లు, ఆర్‌ఎల్ 106 ఇళ్లు, ఆర్‌సి 203 ఇళ్లు ఉన్నాయన్నారు. వీటిపై ప్రత్యేక దష్టి పెట్టి వాటి నిర్మాణాలను ముందుకు తీసువెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షం లో చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రామాంజనేయరెడ్డి, ఎంపీడీవో సిద్ధారెడ్డి, హౌసింగ్ ఏఈ రమణారెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ


సచివాలయ సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎంపీడీవో రఘునాథగుప్తా

గోరంట్ల రూరల్: మండల పరిధిలోని నార్సంపల్లి గ్రామ సచివాలయాన్ని శుక్రవారం ఎంపీడీవో రఘునాథ గుప్తా సందర్శించి రికార్డులను పరిశీలించారు. అలాగే సచివాలయ కార్య దర్శులు, సిబ్బంది, వాలంటీర్లకు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వైఎస్‌ఆర్ బీమా పథకం గురించి వాలంటీర్లు, సిబ్బందికి దిశా నిర్దేశనం చేశారు. తర్వాత అన్ని పథకాల ఈ కేవైసీలకు సంబంధించి సకాలంలో అన్ని పూర్తి చేయాలన్నారు. ఎవరూ పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. సమావేశంలో కార్యదర్శి ప్రకాష్ సోనియా, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొ న్నారు.

ఎమ్మెల్యే శంకర నారాయణ నాయకత్వంలోనే పనిచేస్తాం

గోరంట్ల రూరల్ : మండల రెడ్డి కమ్యూనిటీ సోదరులు ఎమ్మెల్యే శంకరనారాయణ నాయకత్వంలోనే పని చేస్తున్నామని గోరంట్ల వైసిపి నాయకులు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బూదిలి వేణుగోపాల్ రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ రఘురామ్‌రెడ్డి, ఎడిసిసి బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2014లో పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్తగా మాలగుండ్ల శంకరనారాయణ నియమితులైన రోజు నుంచి ఆయన నాయకత్వంలో పనిచేస్తున్నామని, రాబోయే రోజుల్లో కూడా ఆయన నాయకత్వాన్ని బలపరుస్తూ రాబోయే ఎన్నికల్లో రెండో సారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలిపారు. ఈ విషయంపై రెడ్డి కమ్యూనిటీ తరపున అధిష్టానం వద్దకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. శంకరనారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మండలాల్లో మండల, పంచాయతీ స్థాయి స్థానాలను వైసిపి గెలుపొందిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మండలానికి చెందిన వందలాది మంది రెడ్డి కమ్యూనిటీ సోదరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

లేపాక్షి: మండల పరిధిలోని చోళసముద్రం సెక్టార్ సిరివరం, మానెంపల్లి పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ సెంటర్లలో పూర్వ ప్రాథమిక విద్య ముగించుకుని ప్రాథమిక విద్య (ఎలిమెంటరీ స్కూల్)కు పంపడానికి ప్రీ స్కూల్ పిల్లలకు శుక్రవారం హిందూపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ రెడ్డి రమణమ్మ అధ్వర్యర్యంలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీడీపీఓ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది అంగన్వాడీ కేంద్రం నుంచే ప్రారంభమవుతుంద న్నారు. అనంతరం పిల్లలకు సర్టిఫికెట్‌లు ప్రదానవ చేసి సత్కరించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ జయమ్మ, సిరివారం, మానేంపల్లి పంచాయతీలోని అంగన్వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రు లు, సర్పంచి నేత్రావతి, ఎంపీటీసీ నాగమణి, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలకు ప్రత్యేకంగా ఇంటర్ కళాశాల

పెనుకొండ : పట్టణంలోని తోటగిరి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికల కోసం ప్రత్యేకంగా ఇంటర్ కళాశాల ఏర్పాటు చేసినట్లు హెచ్‌ఎం జ్యోతిలత తెలిపారు. సిఇసి, ఎంపీసీ గ్రూపుల్లో ఫస్ట్, సెకండ్ ఇయర్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఉపాధ్యాయ బందం పట్టణంలో అడ్మిషన్ డ్రైవ్ చేపట్టారు. ఇందులో భాగంగా విద్యార్థినుల ఇళ్లకు వెళ్లి బాలికలకు ప్రత్యేకంగా ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల ప్రారంభించారని తెలిపారు. అలాగే పూర్తిస్థాయిలో బోధన సిబ్బంది ఉన్నారని, ప్రత్యేక హాస్టల్ సదుపాయం ఉందని తల్లిదండ్రులకు వివరించారు.

మలేరియాపై అవగాహన సదస్సు

బుక్కపట్నం : సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పెనుగొండ సబ్ యూనిట్ మలేరియా అధికారి రమణయ్య సూచించారు. మలేరియా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా అధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌బైజర్ రామ్మోహన్, వైద్య సిబ్బంది నరసింహులు, సుబ్బరాయుడు, మురళిగౌడ్, రామలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతంతో ఒకరు మృతి

చెన్నేకొత్తపల్లి : మండల పరిధిలోని గంగినేపల్లి గ్రామానికి చెందిన అమర్నాథ్(37) శుక్రవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. అతడి తండ్రి ఓబులేసు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలో నిర్మిస్తున్న నూతన గృహానికి నీళ్లు పెడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడన్నారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చెరువులో పడి గొర్రెల కాపరి మృతి

అమరాపురం : గొర్రెలకాపరి చెరువులో పడి మృతిచెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. ఏఎస్‌ఐ రామాంజనేయులు వివరాల మేరకు.. మండల పరిధిలోని కొర్రవు గ్రామానికి చెందిన మంజునాథ (32) గొర్రెలను నిద్రగట్ట చెరువులో శుభ్రం చేస్తుండగా కాలుజారి నీటిలో పడి మృతి చెందాడు. ఆయన తండ్రి ఈరన్న, భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అతడికి ఇద్దరు సంతానం ఉన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

లేపాక్షి: మండల పరిధిలోని కొండూరు పంచాయతీ తిమ్మగానపల్లి గ్రామ సమీపంలో పేకాట స్థావరంపై జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ పాటు స్థానిక పోలీసులు దాడులు చేశారు. ఈ సందర్భంగా 12 మంది జూదరులను అరెస్టు చేసి వారి నుంచి రూ. 1,33,065, 8 ద్విచక్ర వాహనాలు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో స్థానిక పోలీసులు ధనుంజయ్, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: మండల పరిధిలోని సంజీవరాయినిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను శుక్రవారం అరెస్టు చేసి వారి నుంచి రూ. 10,300 నగదు, 3 వాహనాలు స్వాధానం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. అలాగే వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపనున్నట్లు ఎస్సై తెలిపారు.

పిడుగుపడి రెండు ఆవులు మృతి

కొత్తచెరువు : పిడుగు పడి రెండు ఆవులు మృతిచెందిన సంఘటన గురువారం రాత్రి మండల పరిధిలోని పాత దేవరపల్లిలో చోటుచేసుకొంది. బాధిత రైతు కురుబ సూరి తెలిపిన వివరాలు.. గురువారం రాత్రి గాలివాన, ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసిందన్నారు. ఆ సమయంలో పిడుగు పడడంతో ఇంటి ముందు చెట్టు కింద కట్టేసిన రెండు జెర్సీ ఆవులు మృతి చెందాయన్నారు. దీంతో రూ. లక్ష నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు. ఈ విషయం తెలిసి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ బాధిత రైతును పరామర్శించారు.

ఆంజనేయుని ఆలయం పున:ప్రతిష్టాపన


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న సోమకోటి

పుట్టపర్తి రూరల్: మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లి ఆంజనేయస్వామి ఆలయ పున్ణ ప్రతిష్టాపన కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అటవీ ప్రాంతంలో వెలసిన పురాతన ఆంజనేయస్వామి ఆలయాన్ని తొలగించి ఆ స్థానంలో రూ. 50 లక్షలతో నూతనం గా నిర్మించారు. వానవోలుకు చెందిన పుట్ట నాగరాజుశర్మ ఆధ్వర్యంలో యజ్ఞ యాగాదులు నిర్వహించగా గంగిరెడ్డిపల్లి, దిగువచెర్లోపల్లి, సాతార్ల పల్లి గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శుక్రవారం కలశపూజ, మహాగణపతి హోమం, మహా యజ్ఞం నిర్వహించారు. శనివారం ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్ట, మహాగణపతి, దత్తాత్రేయ విగ్ర హాల ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆలయానికి వచ్చే భక్తులకు మూడు రోజులు పాటు అన్నప్రసాదాలను నిర్వాహ కులు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించారు. అలా గే ఆలయం ముందు చెక్క భజన, నవరత్నాలు పౌరాణిక నాటకాలు ప్రదర్శించారు. శుక్రవా రం జరిగిన పూజా కార్యక్రమాల్లో పుట్టపర్తి ఎంపీపీ ఏ.వి.రమణారెడ్డి, టిడిపి హిందూపురం పార్లమెంటు కార్యదర్శి సోమకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

మెగా డీఎస్సీ ద్వారా 50 వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే ప్రభుత్వం భర్తీ చేయాల ని శ్రీసత్య సాయి జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులు సకల రాజా డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో పాటు గ్రూప్-1, 2, ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులు పెంచాలని తెలిపారు. సచివాలయ పోస్టులు 21,000 ఖాళీగా ఉన్నాయని వాటిని ప్రభుత్వం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలని, అంతవరకు నిరుద్యోగ భతి నెలకు రూ. 10వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అలాగే నంద్యాల జిల్లాలో నూతన పరిశ్రమలు నెలకొల్పి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు రవి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

గాండ్లపెంట : స్థానిక గ్రంథాలయాన్నిశుక్రవారం జిల్లా ఛైర్మన్ ఉమా మోహన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన కథల పుస్తకాలు, విద్యార్థులు వేసిన డ్రాయింగ్ తదితర వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట గ్రంథాలయ అధికారిణి పర్వీన్‌బాను ఉన్నారు.

చంద్రబాబు సీఎం కావడం ఖాయం

మడకశిర రూరల్ : రాబోయే ఎన్నికల్లో టిడిపి అత్యధిక స్థానాలు గెలుచుకుని చంద్రబాబు సీఎం కావడం ఖాయమని టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం మడకశిర టిడిపి నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాలు, మున్సిపాలిటీ కన్వీనర్లు పార్టీ అభివద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. మడకశిరలో టిడిపి ఎమ్మెల్యేను గెలిపించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్లు కుమార్ స్వామి, దాసిరెడ్డి, మనోహర్, లక్ష్మీనారాయణ, గణేష్ పాల్గొన్నారు.

9వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

చిలమత్తూరు : టేకులోడులోని మహాత్మా జ్యోతిబాపూలే ఏపీ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతిలో(ఎస్సీ-1, ఎస్టీ-1) ప్రవేశానికి ఈ నెల 12లోపు దరఖాస్తు చేసుకోవాలని హెచ్‌ఎం శ్యామ్ భూపాల్ రెడ్డి తెలిపారు. 20వ తేదీ పరీక్ష ఉంటుందని, దరఖాస్తు నేరుగా పాఠశాలలో ఇవ్వాలని సూచించారు.

'పది' సప్లిమెంటరీ పరీక్షకు 10 మంది గైర్హాజరు

చిలమత్తూరు: పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా శుక్రవారం జరిగిన తెలుగు పరీక్షకు 10 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఇన్‌ఛార్జి ఎంఈఓ నాగరాజు నాయక్ తెలిపారు. మొత్తం 68 మంది పరీక్ష ఫీజు చెల్లించగా అందులో కాగా 52మంది హాజరైనట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వాసుపత్రిలో భోజనప్యాకెట్లు పంపిణీ


ఆస్పత్రిలో రోగులకు భోజన ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

ధర్మవరం టౌన్: రాష్ట్ర పద్మశాలీయ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో 400 మంది రోగులకు భోజన ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో సంఘం పెద్దల కమిటీ సభ్యులు మెటికల కుళ్లాయప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జింకా రాజేంద్రప్రసాద్, పద్మశాలీయ సంఘం చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఊట్ల వరప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జాన పాటిమోహన్ పాల్గొన్నారు.